ఆదివాసీల సమస్యలు సీఎం దృష్టికి తీసుకువెళ్తా!

మాజీ ఉప ముఖ్యమంత్రి, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట : సాంప్రదాయ ఆదివాసీల సమస్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి, వైఎస్.జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లానని మాజీ ఉప ముఖ్యమంత్రి, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం పట్టణంలోని సారవకోట మండలానికి చెందిన సాంప్రదాయ ఆదివాసీలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ, భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం వారు వైసిపి కార్యాలయంలో మాజీ మంత్రి, కృష్ణదాస్‌ను కలిసి, తమ సమస్యలపై వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సంధర్భంగా వారు కృష్ణదాస్‌తో మాట్లాడుతూ ఆదీవాసీల మనుగడకు ప్రశ్నార్థకంగా మారుతున్న జివో నెం-52ను రద్దు చేయాలని కోరారు. అనంతరం కృష్ణదాస్ మాట్లాడుతూ ఆదివాసీల సమస్యలపై ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డి పరిష్కారం చేయాలనే ఆలోచనతోనే వున్నారని తెలిపారు. ఆదివాసి మహిళను ఉప ముఖ్యమంత్రి చేసిన ఘనత, పోడు భూములు విషయంలో జగన్మోహన్‌రెడ్డి ఆదివాసీల పక్షపాతిగా నిలిచారని అన్నారు. ఆదివాసీలకు న్యాయం జరుగుతోందని, మీ విన్నపాన్ని సిఎం దృష్టికి తీసుకువెళ్తానని కృష్ణదాస్ తెలిపారు.

జిల్లాను ప్రగతపథంలో నడిపేందుకు కృషి చెయ్యండి

సమీక్షలో
ఎంపీ రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా సమగ్రాభివృద్ధికి పార్లమెంట్ అభివృద్ధి పథకం నిధుల కింద అన్ని ప్రాంతాలకు నిధులు కేటాయిస్తున్నానని, ఇంజినీరింగ్ అధికారులు సకాలంలో పనులు చేపట్టి ప్రగతిబాటలో శ్రీకాకుళం జిల్లా పయనించేందుకు కృషి చేయాలని శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఎంపీ సారధ్యంలో వివిధ శాఖల అధికారులతో ఎంపీ లాడ్స్ వినియోగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో గడిచిన ఐదేళ్లలో 345పనులు 25కోట్ల రూపాయలతో చేపట్టామని స్పష్టం చేశారు. రానున్న రెండేళ్లలో మరో రూ. 10కోట్లతో వివిధ అభివృద్ధి పనులు శరవేగంగా జరిపించటానికి ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. వివిధ శాఖలకు చెందిన ఇంజనీరింగ్ అధికారులు సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ, ఎంపీ నిధుల వినియోగంలో శ్రద్ధ, చొరవ చూపాలని కోరారు. ఎంపీ నిధులు సకాలంలో వ్యయం చేయటంలో సీతంపేట ఐటీడీఏ గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ విభాగం ప్రథమ స్థానంలో ఉందని, ఇదే ఒరవడిలో మిగిలిన శాఖలు ముందుకు వెళ్లాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. మందస మండలంలో కొంతమంది రాజకీయ నేతలు ఎంపీ నిధులు వినియోగంలో అడ్డుతగులుతున్నారని, ఇది తగదని ఇప్పటికైనా ఇట్లాంటి ప్రగతి పనులకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో శ్రీకాకుళం జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి ప్రసన్నలక్ష్మీ, వివిధ ఇంజినీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

12న ప్రధానమంత్రి రాకతో ట్రాఫిక్ ఆంక్షలు : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర -శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: భారత దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఈ నెల 12 తేదీన విశాఖపట్నం నగర పర్యటన నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లాలోని ట్రాఫిక్ ఆంక్షలు అమలవు తాయని, జిల్లా పోలీస్ శాఖ అమలుచేస్తున్న ట్రాఫిక్ మళ్లింపు చర్యలుకు ప్రజలు సహకరించాలని ఎస్పీ జి.ఆర్.రాధిక గురువారం ఓ ప్రకటన జారీ చేశారు. శ్రీకాకుళం జిల్లాలోని ఈనెల 12వ తేదీ అనగా శనివారం వేకువజామున 3 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు శ్రీకాకుళం నుంచి జాతీయ రహదారిపైన అనకాపల్లి వైపు వెళ్ళే, భారీ వాహనాలు, ఇతర రవాణా వాహనాలు వివిఐపి భద్రత, పర్యటనకు ఆటంకం లేకుండా, వాహనాల రాకపోకలను పైన పేర్కొన్న సమయం లో అనుమతించబడవని ఎస్పీ తెలిపారు. ప్రధాన మంత్రి పర్యటన నేపథ్యంలో ప్రజలు జిల్లా పోలీసు శాఖ అమలు చేయనున్న ట్రాఫిక్ ఆంక్షల చర్యలకు సహకరిస్తారని ఎస్పీ కోరారు. అత్యవసర సేవలు, ప్రధాన మంత్రి సమావేశ స్థలానికి వెళ్లే వాహనలు మినహాయింపు ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు.

పారిశుధ్య కమిటీలు ఏర్పాటు

విశాలాంధ్ర-కంచిలి : మండలంలోని పెద్ద కొజ్జిరియా, మకరాంపురం పంచాయతీల్లో గురువారం నీరు, పారిశుధ్య కమిటీలను ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచుల అధ్యక్షతన జల జీవన మిషన్ గ్రామ సభలను నిర్వ హించారు. ఈ సందర్భంగా టీం లీడర్ జె వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో నీరు, పారిశుధ్య నిర్వహణకు కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జలజీవన్ మిషన్లో భాగంగా ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా ఈ కమిటీల ఏర్పాటు జరుగుతుంద న్నారు. సర్పంచ్ అధ్యక్షులుగా, కార్యదర్శి కోశాధికారిగా ఈ కమిటీలు పనిచేస్తాయన్నారు. ఇంటింటికి కులాయిలు ఏర్పాటు చేసి, పంచాయతీ తీర్మానం ప్రకారం నామ మాత్రపు నీటి పన్ను వసూలు చేయడం జరుగుతుంద న్నారు. పంచాయితీ పరిధిలో వ్యక్తిగత అకౌంట్‌లు సైతం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఝాన్సీ, డిల్లిరావు, పిఎస్సిఎస్ మాజీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయం, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములన్నీ పక్కాగా ఉండాలి : తహాశీల్దారు

విశాలాంధ్ర-మెళియాపుట్టి: మండలంలోని ప్రభుత్వ భూములన్నీ పక్కగా ఉండాలని తహాశీల్దారు సరోజిని అన్నారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆమె వీఆర్‌ఓ, ఆర్‌ఐ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 22(ఏ) లో ఐదు కేటగిరీలున్నాయని వాటికి సంబంధిత రికార్డులను పక్కాగా తనిఖీలు చేసి గతంలో మాదిరిగా ఉన్నయా లేదన్న వివరాలను సరిచూసుకోవా లన్నారు. అదేవిధంగా మండలంలోని రెవెన్యూ సంబంధిత ప్రభుత్వ భూములు, దేవాదాయశాఖ సంబధిత భూములు ఉన్నాయా లేదా వివాదాలకు దారితీసే విధంగా ఉన్నయా అన్నది సరిచూసుకోని 15వ తేదీ లోపు నివేదికను తమ కార్యాలయానికి అందజేయా లన్నారు. దీని వలన మండలంలో గల ప్రభుత్వ భూములన్నీ పక్కాగా గుర్తించి తద్వారా భవిష్యత్తులో ప్రణాళికలో వాటి వినియోగానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు డిప్యూటీ తహాశీల్దారు శంకర్ రావు, ఆర్‌ఐ వైకుంఠరావు, వీఆర్‌ఓలు తదితరులున్నారు.

రోగులకు అందుబాటులో వైద్యం : వైస్‌ఎంపీపీ, సర్పంచ్‌లు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంతో రోగుల చెంతకే వైద్య సేవలు అందుతున్నాయని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావు, సర్పంచ్ కాళ్ళ సంజీవరావులు అన్నారు. గురువారం మేజరు పంచాయతీ పరిధిలోగల సచివాలయం వద్ద నిమ్మాడ పీహెచ్‌సీ వైద్యులు మద్ది నితీష్‌కుమార్, బి.మేఘనలు నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషన్ కార్యక్రమాన్ని వీరు ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు వైద్య సేవలను అందుబాటు లోకి తీసుకొస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అంతా సద్వినియోగం చేసుకోవా లని కోరారు. అలాగే గ్రామీణులు చిన్న అనారోగ్యానికి పీహెచ్‌సీలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా సొంతూరులోనే వైద్య సేవలు పొందేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. అనంతరం వైద్యులు 200 మంది రోగులను వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్. యోగేశ్వరరావు, వార్డుమెంబర్ బోయిన క్రిష్ణారావు, 104 సిబ్బంది ఎం. రామారావు, సిహెచ్. సూర్యనారాయణ, అశావర్కర్లు, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

రైతులలకు న్యాయం చేయాలి

టిడిపి జిల్లా అధ్యక్షులు
కూన రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: సుడిదోమ కారణంగా వరి రైతు నష్టపోయిన మొత్తానికి ప్రభుత్వం పరిహారం అందించాలని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఆమదాలవలస మండలం కొర్లకోట, చీమల వలస, రావికండిపేట గ్రామాలు పర్యటించి పొలాలను పరిశీలించారు. దోమపోటుకు గురైన వరి పంటను పరిశీలించి రైతులకు న్యాయం జరగాలని వ్యవసాయ అధికారులతో మాట్లాడారు. పంట కాలంలో రైతులకు సరైన అవగాహన కల్పించకపోవ డంతో ఇటువంటి వాటిని రైతులు ఎదుర్కోలేక పోయా రని ఆవేదన చెందారు.

సకాలంలో ఎరువులు అందుబాటులో లేక, ఉన్న సామాన్య రైతుకు అవి అందక ఈ దుస్థితి ఏర్పడిందని ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. ఏది ఏమైనా రైతుకు నష్టపరిహారం అందవలసినదేనని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొర్లకోట సర్పంచ్ ప్రతినిధి సనపల అప్పలనాయుడు జడ్పీటిసి అభ్యర్థి సనపల దిల్లేశ్వరరావు ఎంపీటీసీ అన్నెపు భాస్కరరావు, మండల టిడిపి అధ్యక్షులు నూకరాజు కొర్లకోట, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నల్ల జెండాలతో రెండు రోజులు వామపక్షాల నిరసన

విశాలాంధ్ర-శ్రీకాకుళం: రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న ప్రధాని మోడీ పర్యటనకు నిరసనగా నవంబరు 11, 12 తేదీలలో జిల్లా వ్యాప్తంగా నల్ల జెండాలతో వామపక్షాల అధ్వర్యంలో నిరసనలు చేస్తున్నట్లు, నిరసనలు జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. శ్రీకాకుళంలో సిపిఎం జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు భవిరి కృష్ణమూర్తి, సిపిఐఎంఎల్ (న్యూడెమోక్రసీ) జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్‌లు మాట్లాడుతూ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలిపారు. ఇంత వరకు హెూదా ఇవ్వలేదని, విభజన హామీలు నెరవేర్చలేదని, రైల్వేజోన్ ఏర్పాటు చేయలేదని, సుజల స్రవంతి పనులు జరగ డం లేదని అన్నారు. విశాఖ స్టీలు ప్లాం టు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే ఇంతవరకు కేంద్ర బిజెపి ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. 700 రోజులుగా స్టీలు ప్లాంటు ఉద్యోగులు, కార్మికులు ఆందోళన చేస్తుంటే కనీసం స్పందనలేదని, నిరసన వ్యక్తం చేసేందుకూ అవకాశం ఇవ్వడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రజల మనోభా వాలను పరిగణనలోకి తీసుకుని వైసిపి నాయకులు ప్రధానిని ప్రశ్నించాలని కోరారు. వినాశకర కొవ్వాడ అణుపార్కు రద్దు చేస్తున్నట్లు విశాఖపట్నంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రకటన చేయాలని డిమాండ్ చేసారు. కొవ్వాడ అణుపార్కు ఉత్తరాంధ్రకు మరణశాసనమని వారన్నారు. అమెరికా షరతుల కు లోబడి కొవ్వాడలో అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయడా నికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొవ్వాడ అణుపార్క్ రద్దు చేయాలని శాసనసభలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కొవ్వాడలో అణు పార్క్ పెట్టడంపై వైసీపీ, టీడీపీ ఎందుకు మాట్లాడం లేదని వారు ప్రశ్నించారు. కొవ్వాడలో అణు పార్క్ పెట్టడం అంటే శ్రీకాకుళం జిల్లాలో అణుబాంబు పెట్టడమేనని వారు అన్నారు. గుజరాత్ రాష్ట్రంలో మితివిర్దిలో పెట్టాల్సిన అణు విద్యుత్తు కేంద్రం అక్కడ రైతులు, ప్రజలు వ్యతిరేకించడంతో కేంద్ర బిజెపి ప్రభుత్వం కొవ్వాడకు తరలించిందని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, జర్మనీ, జపాన్ లాంటి సాంకేతిక పరిజ్ఞానం గల దేశాలు అణువిద్యుత్ కేంద్రాలను మూసివేస్తున్నారని గుర్తు చేశారు. 1986లో చెర్నోబిల్ అణుప్రమాదం జరిగిన తర్వాత అక్కడ మానవాళికి నివసిం చడానికి వీలులేకుండాపోయిందని అన్నారు. ప్రపంచంలో అత్యంత ఎక్కువ యురేనియం నిల్వలున్న ఆస్ట్రేలియా లో ఒక్క అణువిద్యుత్తు కేంద్రం కూడా లేదని అన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాల పై ఉధృత పోరాటాలు చేస్తాం అన్నారు. ఈ నిరసనల లో జిల్లా ప్రజలు, విద్యార్థి, మేధావి, యువత, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రగ్బీ పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-నందిగాం : రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు జైపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక అయ్యారు. తొమ్మిదవ తరగతి పి రాజేష్, పదవ తరగతి విద్యార్థులు ఎంపిక కావడం గర్వంగా ఉందని హెచ్‌ఎండి శ్రీనివాసరావు తెలిపారు. చదువుతోపాటు ఆటలు కూడా విద్యార్థులకు దోహదపడతాయని ఆయన అన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం బారువలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాలికల మరుగుదొడ్ల నిర్మాణానికి ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ గురువారం శంకుస్థాపన చేశారు. పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఎంపిల్యాడ్ నిధులు 5లక్షల రూపాయలతో ఈ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజక వర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపి రామ్మోహన్‌నాయుడు సహకరించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తాము అధికారంలో లేనప్పటికి అవకాశం ఉన్నంత వరకు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ఎంతో తృప్తినిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేసి చేతులు ఎత్తేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మద్దిల నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటిసి చంద్రమోహన్, మాజీ ఎంపిపి శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది మద్దు కుమార్, దున్న సత్యం, రాజేష్‌ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంతోనే ప్రగతి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సీతంపేట: మండలంలో గడప, గడపకి మన ప్రభుత్వంలో భాగంగా పెద్దూరు, వలసగూడ, గాంధీగూడ, కారిగూడ, పనుకువలస, మర్రిగూడ గ్రామాల్లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయా అనే విషయంపై పాలకొండ ఎమ్మెల్యే కళావతి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వైయస్సార్ ప్రభుత్వంతోనే ప్రగతి సాధించడం జరుగుతుందని తెలిపారు, ఈ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు పేద ప్రజలకు నేరుగా అందుతున్నాయని తెలిపారు, అనంతరం అద్దాల మామిడిగూడ, డేప్పిగూడ, గాంధీగూడ గ్రామాల్లో ఏర్పాటు చేసినటువంటి మంచినీరు ట్యాంకలును ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, తాసిల్దార్ నరసింహామూర్తి, ఏపీవో సాగర్, వైసీపీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

విద్యపై ప్రభుత్వానికి ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-కొత్తూరు : విద్యే ఒక దేశాభివృద్ధికైనా, ఒక కుటుంబాభివృద్ధికైనా ముఖ్యమని నమ్మిన సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ మూడున్నర ఏళ్ళుగా ఎన్నో వినూత్న పథకాలను అమలుచేసిందని, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. గురువారం అమె మండలం నివగాం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నాడు-నేడు క్రింద మంజూరైన రూ.17 లక్షలు, కుంటిభద్రలో ఎంపీపీ పాఠశాలకు నాడు-నేడు నిధులు రూ.12లక్షలు మంజూరైన పనులకు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాలయం విద్యార్థులకు ఆహ్లాద కరంగా కనిపించాలని, అప్పుడే చదవా లన్న ధ్యాస విద్యార్థులకు ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమానికి జెడ్పిటిసి కామక ప్రభావతి హాజరయ్యారు. తమ గ్రామానికి ప్రధాన రహదారితో కలసే రోడ్డు అధ్వాన్నంగా వుందని, గ్రామానికి ఇంటింటికి కుళాయి పథకం ఇస్తామని చెప్పినమాట ఎమ్మెల్యే శాంతి మాట తప్పారని, ఏ సమస్య చెప్పినా పట్టించుకోవడంలేదని ఆ నేతలు గైర్హాజరయ్యాయని చెప్తున్నారు. కాగా మండలం లో జరిగిన ఎమ్మెల్యే శాంతి కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ గోగుల మాధవి ప్రతినిధి గోగుల వరప్రసాద్ నాయుడు పిఎఎస్ చైర్మన్ చింతాడా సూర్యనారాయణ, వైసీపీ జిల్లా కమిటీ కార్యదర్శి భూర్లె శ్రీనివాస్ రావు, వైసీపీ నాయకులు గండివలస ఆనంద రావు, విన్నింటి రామారావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మోడల్ ప్రాథమిక పాఠశాలను, స్కూల్ కాంప్లెక్స్ ప్రతినిధి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులకు తగిన సూచనలు చేశారు. అలాగే పాఠశాల నిర్వాహణ పై, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. రామారావు, ఉపాధ్యాయులు సన్యాసిరావు, ఎల్ వి రమణ, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న ట్యాంకర్ : డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలంలోని అల్లినగరం జంక్షన్ జాతీయ రహదారిపై గురు వారం వేకువ జామున జరిగిన ప్రమాదంలో ట్యాంకర్ డ్రైవర్ గొర్ల వెంకునాయుడు(37) మృతి చెందాడు. ఒడిస్సా నుంచి విశాఖపట్నం వైపు యాసిడ్ లోడ్ తో వెళ్తున్న ట్యాంకర్ ముందు వెళు న్న లారీని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మృతిచెందిన ట్యాంకర్ డ్రైవర్ విశాఖపట్నం జిల్లా అచ్యుతాపురం మండలం సెట్టివానిపాలెం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ట్యాంకర్ క్యాబిన్లో చెక్కుకున్న డ్రైవర్ మృతదేహాన్ని పోలీసులు అతి కష్టం మీద బయటకు తీశారు. ఈప్రమాదంలో క్లీనర్ సురక్షితంగా బయట పడ్డాడు. ఎస్ఐ వి.సత్యనారాయణ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు డిజి పురం విద్యార్థులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం దండుగోపాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు, రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు వి.జానకి రామయ్య తెలిపారు. ఈనెల 9న శ్రీకాకుళంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు పోటీలో 14 సంవత్సరాలలోపు విద్యార్థులకు జరిగిన పోటీలో టెన్నికాయిట్ విభాగంలో మురపాల జస్వంత్, త్రోబాల్ పోటీలో సిరియాల మణికంతలు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర పోటీలలో రాణించాలని, ఇంకా ఉన్నత స్థాయి పోటీలో పాల్గొనాలని ఆకాక్షించారు. అలాగె విద్యార్థులు కు మంచి శిక్షణ ఇచ్చిన, వ్యాయామ ఉపాధ్యాయులు డోల సూర్యాకాంతంను కొనియాడారు. ఈ కార్యక్రమం లో, ఉపాధ్యాయులు భాస్కరరావు, లక్ష్మీకాంతం, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మి , భవాని, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమ, చిన్నారావు, రాము, మార్కండేయులు, సి ఆర్ పి గిరి, రోజా, దయాసాగర్, శివ పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర-బూర్జ : మండలంలోని పాలవలస రైతుభరోసాకేంద్రంలో రబీ సీజన్లో వచ్చే సబ్సిడీ విత్తనాలను డీసీఎంఎస్ మెంబర్ జల్లు బలరాంనాయుడు చేతులమీదగా గురువారం రైతులకు అందజేశారు. అంద జేసిన వాటిలో మినుములు, పెసలకు ముప్పై శాతం సబ్సిడీ వర్తిస్తుందని, కట్టె విత్తనాలకు ఎలాంటి సబ్సిడీ వర్తించదని గ్రామ వ్యవసాయ అధికారి ఇంజరాపు హేమలత వెల్లడించారు. బలరాం నాయ్డు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు అలోచన చాలా గొప్పదని, ఈ విధానంపై దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూస్తుందని తెలిపారు. ప్రతీ రైతూ ఆర్బీకేలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మోహేంద్రకుమార్, గ్రామం లోని రైతులు పాల్గొన్నారు.

కొత్తపేట వాసికి జిల్లా జడ్జిగా పదోన్నతి



విశాలాంధ్ర - ఎచ్చర్ల : గ్రామానికి చెందిన పప్పల గోవర్ధన్ జిల్లా జడ్జిగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం విశాఖపట్నంలో ఏడవ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జిగా ఉన్న గోవర్ధన్‌ను పన్నెండవ అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి (విశాఖపట్నం)కు పదోన్నతిపై నియమించారు. ఈయన తండ్రి పప్పల జగన్నాథ రావు జిల్లా బాధ్యతలు నిర్వర్తించి పదవి విరమణ చేశారు. గోవర్ధన్ జిల్లా జడ్జిగా పదోన్నతి పొందడం పట్ల కొత్తపేట గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

టీడీపీ బలోపేతానికి కృషి : నిమ్మక జయకృష్ణ

విశాలాంధ్ర-సీతంపేట : పాలకొండ నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పార్టీ కార్యకర్త లంతా కలిసికట్టుగా పని చేసి 2024 ఎన్నికల్లో విజయం సాధించుటకు కార్యకర్తలు పాటుపడాలని తెలుపుతూ గురువారం సీతంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాలకొండ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ సమావేశం నిర్వహించారు. ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ నాయుకులు గెలుపు దిశగా పనిచేయాలని తెలిపారు. పేదప్రజలకు అండగా టీడీపీ ఎప్పుడూ ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె అప్పలనాయుడు, చంద్రరావు, నిమ్మక నాగేశ్వరరావు, ఎస్ ముఖలింగం,తెలుగుదేశం నాయుకులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైసీపీ గూటికి చేరిన కుటుంబాలు

విశాలాంధ్ర-పొందూరు : పొందూరు మేజర్ పంచాయతీ పరిధిలో గల లక్ష్మం పేటకు చెందిన సుమారు 25 కుటుంబాలు టిడిపిని వీడి వైయస్సార్ పార్టీలో చేరారు.ప్రముఖ వ్యాపారవేత్త గుడ్ల మోహనరావు పార్టీలోకి ఆహ్వానించగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, లక్ష్మీపేట గ్రామానికి చెందిన కోరాడ వెంకటరావు, కర్రి కుమార్, కోరాడ మల్లేష్, కోరాడ అప్పన్న, మొకర వెంకట్రావు, అలబాన రాము, అలబాన కుమారి, అలబాన సింహాచలం, అలబాన సంతోష్, మొకర జయమ్మ తదితరులు సుమారు 25 కుటుంబాలు ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం సమక్షంలో యువ నాయకుడు చిరంజీవి నాగ్ చేతుల మీదుగా పార్టీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, జడ్పీటిసి లోలుగు కాంతారావు, మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు, వైస్ ఎంపీపీ వందాన వెంకట్రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాడన సునీల్, స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మి పాల్గొన్నారు.

చెరకు టన్నుకు రూ 3,500/- ఇవ్వాలి

- రాష్ట్ర ప్రభుత్వం సలహాదాలను పునరుద్ధరించాలి
- రైతులకు అవసరంలేని ఎరువులను అంటకట్టొద్దు

విశాలాంధ్ర-రేగిడి : చెరుకు పరిశ్రమ పరిశ్రమను కాపాడడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం సరికాదని ఆంధ్రప్రదేశ్ చెరకు రైతుల సంఘం నాయకులు బుడత అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం శంకర్ గ్రామంలో విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి చెరకు రైతులకు అండగా ఉంటానని పాదయాత్రలో హామీ ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చాక కేవలం కమిషన్ వేసి చేతులు దులుపుకున్నారు తప్ప కమిషన్ ఇచ్చిన నివేదికపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం టన్నుకు 3050 రూపాయలు మద్దతును ప్రకటించినప్పటికీ పెరిగిన వ్యవసాయ పెట్టుబడులు నేపథ్యంలో రైతుకు ఏ మాత్రం కూడా గిట్టుబాటు కావడం లేదని, కనుక రాష్ట్ర ప్రభుత్వం కూడా సలహాధరని ఇచ్చే రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని వారు తెలిపారు. క్రషింగ్‌కు ముందు పారిస్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం ధర ప్రకటించాలని ఆయన కోరారు. చెరకు పరిశ్రమ వడిదొడుకులు మధ్య కొనసాగుతుందని పరిశ్రమకు జీవం పోయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని గుర్తు చేశారు. అందులో భాగంగా ఒంటికన్ను మొక్కలను 75 శాతం రాయితీతో రైతులకు అందించాలని తేలికపాటి చిన్న తరహా యంత్రాలను రైతులకు సబ్సిడీతో అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీనిపై త్వరలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. చెరకు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి నారు జనార్ధన్‌రావు మాట్లాడుతూ టన్ను చెరకు రూ3500/-ఇవ్వాలని డిమాండ్ చేశారు. పారిస్ షుగర్ ఫ్యాక్టరీ అధ్వర్యంలో బొబ్బిలి భీమసింగి ఫ్యాక్టరీల నుంచి తరలిస్తున్న చెరుకకు రవాణా ఖర్చులు యాజమాన్యం భరించాలని, దళారుల ప్రమేయం లేకుండా ఆయాచోట్ల కావలసిన కాటాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్యారిస్ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో రైతులకు ఇస్తున్న ఎరువులతో పాటు అవసరంలేని క్రిమిసంహారక మందులను అంటగట్టడం వల్ల రైతుకు భారంతోపాటు భూసారాన్ని కోల్పోవాల్సి వస్తుందని సంఘం రాజాం నియోజకవర్గం కార్యదర్శి పాలవలస రామనాయుడు అన్నారు. చెరకు రైతులతో సమావేశం ఏర్పాటుచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ద్వారపూడి అప్పలనాయుడు చిన్నమనాయుడు తదితరులు ఉన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పలాస : కాశీబుగ్గ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాసరావు వ్యక్తిగత సహాయకుడు సిహెచ్. శ్యామలరావు లారీ ఢీకొని గురు వారం మృతిచెందారు. పలాస మండలం లక్ష్మిపురం టోల్‌గేట్ వద్ద ఈ సంఘటన చోటుచేసుకుంది. రోజువారీ విధులలో భాగంగా ఇన్‌స్పెక్టర్‌తో కలిసి లారీలను తనిఖీ చేస్తుండగా టెక్కలి నుండి ఇచ్ఛాపురం వైపు వెళ్ళే లారీ ఢీకొంది. లారీ డ్రైవర్ వాహనంతో పరారీ కాగా ఇచ్ఛాపురం టోల్‌గేట్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మృతుడు శ్యామలరావుకు భార్య, కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాశిబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైసీపీ ప్రభుత్వంతో విద్యాభివృద్ధి

మున్సిపల్ చైర్మన్ బల్ల

విశాలాంధ్ర-పలాస : వైసీపీ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో విద్యాభివృద్ధి చెందుతుందని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. గురువారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 3వ వార్డు పెంటిభద్ర ఎంపియుపి పాఠశాలలో నాడు-నేడు పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. నాడు-నేడు పథకం కింద-2 కింద 12 లక్షల రూపాయల నిధులతో నూతనంగా మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీరు, పాఠశాల వైకప్పు మరమ్మతు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ టి.రాజగోపాల్, కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు, స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ సవర ఢిల్లీశ్వరి, ప్రధానోపాధ్యాయులు పి.వైకుంఠరావు, ఉపాధ్యాయులు సవర సుబ్రమణ్యం, మాజీ కౌన్సిలర్ బడకల బాలయ్య, పులిరాజు, తొంప తిరుపతి పాల్గొన్నారు.

అండర్-14 క్రికెట్‌కు ఆదర్శ పాఠశాల విద్యార్థినులు

విశాలాంధ్ర-భామిని : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్)జిల్లా స్థాయి క్రికెట్ పోటీల నుండి రాష్ట్ర క్రికెట్ అండర్-14 విభాగంలో ఏ.శృతి, పోతల దీక్షిత ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రఘునాథ పాత్రుని శివకుమార్ తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఎస్‌జిఎఫ్ విభాగం, పాఠశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక చేపట్టినట్లు ఈ మేరకు విద్యార్థులతోపాటు పిడి జి.శివరాం ప్రసాద్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు.

యుఎంఆర్‌కు సీపీఐ నాయకులు పరామర్శ

విశాలాంధ్ర-పాలకొండ : పట్టణానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ అడ్వకేట్ ఉత్తరావల్లి మురళీమోహనరావుకు గురువారం సీపీఐ నాయకులు బుడితి అప్పలనాయుడు, ద్వారపూడి అప్పలనాయుడు, బీసీ నాయుడులు పరామర్శించారు. మూడు రోజుల క్రితం మురళీమోహన్‌రావు మాతృమూర్తి అన్నపూర్ణమ్మ స్వర్గస్తులు అవడంతో పరామర్శించారు. తమ ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.

మునగ పంట నర్సరీ పరిశీలన

విశాలాంధ్ర-రేగిడి : రేగిడి ఆముదాలవలస మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో మునగ పంట నర్సరీని అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి సంకాబత్తుల హరినాథ్ పరిశీలించారు. మునగ పంట నర్సరీతో ఆర్థికవనరులు సమకూర్చుకోవచ్చన్నారు. మునగ పంటలు వేస్తే రైతులు ఆర్థిక పరిపుష్టి చెందుతారని తెలిపారు.మునగ పంటలతో లాభాలు వస్తాయని అన్నారు.మండలంలోని మునగ పంట పండించేందుకు రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. వీరితో పాటు రైతులు, ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర-పాలకొండ: మున్సిపల్ కమిషనర్ దుర్గా ప్రసాద్ పట్టనంలో పలు వార్డులను గురువారం పరిశీలన చేశారు. ప్రధానంగా పారిశుద్ధ్య నిర్వహణపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఏట్రాక్టర్‌లోనైనా చెత్త కనిపిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పారిశుద్ధ్య నిర్వహణపై సిబ్బందితో 20 వార్డులలో పారిశుద్ధ్య నిర్వహణపై ఏవిధంగా పనిచేస్తున్నారని ఆరా తీశారు.

విశాలాంధ్ర ఎఫెక్ట్: చెత్త సేకరణ యంత్రం (కాంపెక్టర్) ఇటీవల మరమ్మతులకు గురై మూలకు చేరిన విషయం విశాలాంధ్ర వెలుగులోకి తేవడంతో స్పందించిన మున్సిపల్ యంత్రాంగం ఎట్టకేలకు మరమ్మతులు చేసి 20వార్డుల్లో పనిచేసే విధంగా చర్యలు చేపట్టారు.

అభివృద్ధి పనులు పరిశీలన

విశాలాంధ్ర-పాలకొండ : నగర పంచాయతీ పరిధిలో 18వ వార్డులో గురువారం అభివృద్ధి పనులను ఆ వార్డు కౌన్సిలర్ కిల్లారి మోహనరావు, 10వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి, కాంట్రాక్టర్ కొంచాడ అరుణ్ కుమార్ పరిశీలన చేశారు. పనులు వేగవంతం చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, సీసీ రోడ్లు, కాలువలు నిర్మాణాలు చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.

జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర-కంచిలి : జిల్లా స్థాయి క్రీడా పోటీలకు కంచిలి ఉన్నత పాఠశాల నుంచి 13 మంది విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం నాయుడు తెలిపారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. హాకీ అండర్ 17 విభాగంలో ఏ రఘు, పి సుస్మిత, ఉషస్విని, అండర్ 14 విభాగంలో కె లావణ్య, జి దీక్షిత, కే తులసి, జి హేమంత్, జి హృతిక్, త్రోబాల్ అండర్ 17 విభాగంలో ఎం సతీష్, 14 విభాగంలో ఎస్ మణికంఠ, ఐ గోవిందులు ఎంపికైనట్లు తెలిపారు. వీరితోపాటు స్టాండ్ బై క్రీడాకారుడు గా ఎన్ పవన్ ఎంపికైనట్లు ఆయన తెలిపారు. వీరికి హెచ్‌ఎం తో పాటు ఎంఈఓ ఎస్ శివరాం ప్రసాద్, పిఈటీ ఉపాధ్యాయురాలు రోజా రాణి, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

జగనన్న పట్టా ఇచ్చారు... లే అవుట్ మరిచారు

విశాలాంధ్ర-హిరమండలం : ఎట్టకేలకు జగనన్న పట్టాయిచ్చారు కానీ స్థలం నేటికీ లబ్ధిదారులకు చూపించడం లేదు. హిరమండలం మేజర్ పంచాయతీ లోని సంతతోట దిబ్బ వంశధార నదిఒడ్డున 80 మందకి ఇక్కడ పట్టాలు ఇచ్చారు. అయితే 3 సంవత్సరాలు అయినప్పటికీ అస్థలంలో లే అవుట్ వెయ్యక లబ్ధిదారులకు స్థలాలు అప్పగించక పోవడంతో లబ్ధిదారులు లబోదిభో మంటున్నారు. నియోజకవర్గం లో జగనన్న కొలనీలు కూడా ఎక్కడ నిర్మితం కావడం లేదు. అయితే ఈ నియోజకవర్గం లో జగనన్న కోలని కి నోచుకోలేదా, ఇంకో ఏడాది న్నర లో ఎన్నికలు జరుగనున్నాయి. స్థలాలు అందజేయని వారికి స్థలాలు అందజేసి, జగనన్న కాలనీపై కూడా ప్రజాప్రతినిధులు, రెవిన్యూ అధికారులు దృష్టి సారించి లబ్ది దారులను ఆదుకోవాలని పలువురు కోరుకుంటున్నారు.

కౌసల్ పరీక్ష రాసిన విద్యార్థులు



విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు, గురువారం కౌసల్ పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు ఇప్పటి వరకు చదువుతున్న పాఠ్యాంశాలపై, జ్ఞానాన్ని వెలికి తీసేందుకు ఈ పరీక్ష నిర్వహించినట్లు ప్రధానోపాధ్యా యులు బరాటం కామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హాకీ క్రీడలో 'శ్రీ జ్ఞానజ్యోతి' విద్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్ విద్యార్థినులు హాకీ క్రీడలో తమ ప్రతిభ కనబర్చారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా లెవెల్ హాకీ సెలక్షన్‌లో శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌కు చెందిన విద్యార్థినులు ఎస్.పూజ, ఎస్.కరుణ, వి.జ్యోతిష, బి.హారతి, బి.పద్మావతి, టి.కీర్తన తదితరులు తమ ప్రతిభ కనబర్చి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనారు. ఈ సంధర్భంగా హాకీ క్రీడలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినులకు స్కూల్ మేనేజ్‌మెంట్ సభ్యులు, బోర రామారావు, వెలమల భాస్కర రావు, తర్రా సత్యన్నారాయణ, పాగోటి లక్ష్మీ, పిఈటీ, పల్లి అప్పలరాజు తదితరులు పుష్పగుచ్ఛ మందించి, అభినందనలు తెలియజేశారు.

విశాఖను రాజధానిగా చేసేవరకు మా ఉద్యమాలు ఆపేది లేదు

నాన్ పొలిటికల్ జేఏసీ

విశాలాంధ్ర-టెక్కలి : విశాఖను పరిపాలన రాజధానిగా చేసేవరకు మా ఉద్యమాల ఆపేది లేదని నాన్ పొలిటికల్ జేఏసి ఆధ్వర్యంలో స్థానిక రాయల్ రెస్టారెంట్ ప్రాంగణంలో గురువారం అఖిలపక్షాలతో చర్చావేదిక నిర్వహించారు. ఈ చర్చ వేదికలో ఉత్తరాంధ్ర ప్రాంతం వెనకబాటుకు గురైందని ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే విశాఖను పరిపాల రాజధాని అయితే ప్రాంతం అభివృద్ధి చెందు తుందని ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదును అభివృద్ధి చెందడంతో మిగతా ప్రాంతాలన్నీ వెనకబడిపోయాయని రాష్ట్రం విడిపోయాక ఆంధ్రప్రదేశ్‌లో మరి అలాంటి తప్పిదం జరగకుండా కర్నూల్ హైకోర్టును, అమరావతి లో అసెంబ్లీని, విశాఖను పరిపాలన రాజధాని గాను చేయడంతో మూడు ప్రాంతాల అభివృద్ధి చెందుతాయని రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. అమరావతిలో శాసనసభ సమావేశాలు నిర్వహిస్తామని రాష్ట్ర అభివృద్ధి అంటే అక్కడున్న 26 గ్రామాలే కాదని రాష్ట్ర మొత్తం అభివృద్ధి చెందడమని ఉత్తరాంధ్ర వెనుకబాటును గమనించిన ముఖ్యమంత్రి

విశాఖను పరిపాలన రాజధానిగా చేసి ఆలోచన చేశారని, విశాఖ అభివృద్ధి చెందిన నగరం కావడంతో తక్కువ ఖర్చుతో రాజధాని నిర్మించు కోవచ్చని ముఖ్య ఉద్దేశంతో విశాఖను పరిపాలన రాజధానిగా ప్రకటించారని దీనిని ఇక్కడ ప్రాంతం వాళ్లే వ్యతిరేకించడం సిగ్గుచేటని మన ప్రాంతంలో రాజధాని వచ్చేటప్పుడు అందరూ కలిసికట్టుగా రాజధాని నిర్మించుకోవా లని స్వార్థ ప్రయోజనాలకు మన ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టడం సబబు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాసు, కేంద్ర మాజీ మంత్రి కృపారాణి, తులసీ దాస్, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, జిల్లా పరిషత్ చైర్మన్ విజయ సాయిరాజ్, టెక్కలి జడ్పిటీసి దువ్వాడ వాని, నాన్ పొలిటికల్ జేఏసీ సభ్యులు, ఎంపీపీలు, జడ్పిటీసిలు, విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామక పత్రం అందించిన స్పీకర్

విశాలాంధ్ర-ఆమదాలవలస: మున్సిపాలిటీ పరిధిలో గొద్దు జ్యోత్స్న అనే యువతికి ఇరిగేషన్ శాఖలో రాష్ట్ర ప్రభుత్వం ఆఫీస్ సబార్డినేట్‌గా కారుణ్య నియామకంలో భాగంగా నియమిం చింది. కారుణ్య నియామక పత్రాన్ని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో సభా పతి తమ్మినేని సీతారాం జోష్నాకు గురువారం అందజేశారు. ఈమె తండ్రి గొద్దు శ్రీనివాస రావు ఇరిగేషన్ శాఖలో పనిచేశారు. శ్రీనివాసరావు హఠాత్మర ణం చెందటంతో అతని సతీమణి రాజేశ్వరికి ఇరిగేషన్ శాఖలోని కారుణ్య నియామకం కింద ఉద్యోగవకాశం ప్రభుత్వం కల్పించింది. కొన్నాళ్లక్రితం ఆమె తనువు చాలించింది. ఇరువురి ఏకైక కుమార్తె జోత్స్న కారుణ్య నియామకంలో భాగంగా ఉద్యోగ కల్పనకు రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంది. ఆమె మైనర్ కావడంతో విన్నపాన్ని అధికారులు తిరస్కరించారు. ఇటీవల జోత్స్నకు ఉద్యోగ అర్హతకు సంబంధించిన వయస్సు నిండటంతో,

ఆమె కుటుంబీకులు స్థానిక శాసనసభ్యులు స్పీకర్ తమ్మినేని సీతారాంను ఆశ్రయించారు. జోత్స్న కుటుంబ పరిస్థితిని స్పీకర్ తమ్మినేని, సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. స్పందించిన సీఎం, జ్యోత్స్నకు నియమ నిబంధనలమేరకు కారుణ్య నియామకంలో భాగంగా ఉద్యోగం కల్పించాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశించారు.దీంతో జోష్నకు ఇరిగేషన్ శాఖలో ఆఫీస్ సబార్డినేట్‌గా నియ మించేలా చొరవ తీసుకున్నారు. నియామక పత్రం స్పీకర్ చేతులమీదుగా అందుకున్నారు. తనను ఆదుకున్న సీఎంకు జగన్మోహన్ రెడ్డికి, స్పీకర్ తమ్మినేని సీతారాంకు జ్యోత్స్న కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రధాని పర్యటన విజయవంతం చేయండి : స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర-పొందూరు : భారత ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ అభివృద్ధి కార్యక్రమాల దృశ్య హాజరవుతున్న పర్యటనను విజయ వంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకుందని స్థానిక శాసనసభ్యులు, ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. మండల కేంద్రంలో స్పీకర్ క్యాంప్ కార్యాల యంలో పొందూరు మండలంలో గల ఎంపీపీ, జడ్పిటిసి, మండల పార్టీ అధ్యక్షులు,పి ఎసిఎస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు. పొందూరు మండలంలో ప్రతి గ్రామ సచివా లయం నుండి ప్రధాని హాజరయ్యే కార్యక్రమానికి పార్టీ క్యాడర్ విశాఖకు తరలివచ్చేలా చూడాల్సిన బాధ్యతను మండల, గ్రామస్థాయి నేతలు తమ భుజస్కందాలపై వేసుకోవాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ మొట్ట మొదటిసారిగా ఉత్తరాంధ్ర విశాఖ పర్యటనలో భాగంగా సుమారు 12 వేల కోట్లతో వివిధ శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టబోతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రధానమంత్రిని గౌరవించుకునేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేయబోయే భారీ బహిరంగ సభను విజయవంతం అయ్యేలా క్యాడర్ సమాయత్తం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, ఎంపీపీ ప్రతినిధి కిల్లి ఉషా నాగేశ్వరరావు, జడ్పిటిసి సభ్యులు లోలుగు కాంతారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రవణమూర్తి, మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షులు గాదు నాగరాజు తదితరులు మాట్లాడారు.

క్రమం తప్పకుండా పరీక్షలు చేసుకోవాలి

విశాలాంధ్ర-ఆమదాలవలస : గర్భిణులు క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించుకుని అందుకు తగిన మందులు వాడుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి బి. నమ్రత ప్రియా అన్నారు. మొనింగి వారి వీధిలో గల అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం లో భాగంగా గురువారం గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తప్పకుండా మందులు వాడకం ఆహార నియమాలు పాటిస్తే సుఖ ప్రసవం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కన్వీనర్ ఎ.గజపతి రావు, ఎం.రవీంద్ర బాబు ఫార్మసిస్ట్ చింతాడ. వరుణ్ కుమార్, వైద్యులు పి. తాతయ్యలు, మహిళా కో ఆర్డినేటర్ రామలక్ష్మి, ఆధ్యాత్మిక కో ఆర్డినేటర్ వి. కృష్ణారావు, కె. ప్రహ్లాద రావు,స్టాఫ్ నర్స్ లు ఫాల్గుణ రావు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలు వృత్తి నైపుణ్యాలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తాల గోపి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : మహిళలు వృత్తి నైపుణ్యాలు పెంచుకొని అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తాల గోపి అన్నారు. ఆజాదిక అమృత్ మహోత్సవం కార్యక్రమం లో భాగంగా శ్రీకాకుళం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యాలయంలో శ్రీకాకుళం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు, ప్రధాన జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తాల గోపి మెప్మా సారథ్యంలోని పొదుపు సంఘాల రిసోర్స్ పర్సన్ మహిళలకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్జిమాట్లాడుతూ మహిళా సాధికారత వలన అన్ని రంగాలలోనూ మహిళల సంఖ్య ప్రస్తుతానికి ఎక్కువగా ఉందని అయితే ఈ సంఖ్య మరింత ఎక్కువగా కావడానికి మహిళలందరూ తమ వృత్తి



నైపుణ్యాలు పెంచుకొని ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సమాజంలోని అసాంఘిక శక్తులు చేసే దురాచారాల పట్ల అత్యంత జాగురుకథ కలిగి ఉండాలని తెలిపారు. మహిళ త్యాగానికి మరొక పేరని మహిళా అభివృద్ధితోనే సమాజంలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్ సన్యాసినాయుడు, మెప్మా పీడీ కిరణ్ కుమార్, పొదుపు సంఘాల రిసోర్స్ పర్సన్ మహిళలు పాల్గొన్నారు.

డిగ్రీ రెండో సెమిస్టర్ పరీక్ష 17కు వాయిదా

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు శుక్రవారం (ఈ నెల 11న) జరగాల్సిన రెండో సెమిస్టర్ రెగ్యులర్/సప్లమెంటరీ పరీక్షలను ఈనెల 17వ తేదీకి వాయిదా వేసినట్లు డీన్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్ తెలిపారు. అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు చెప్పారు. ఈ విషయాన్ని విద్యార్థులు గమనించాలన్నారు.

పని చేయని నీటి పథకం

విశాలాంధ్ర-మందస : మందస మేజర్ పంచాయతీలో పూర్వపు ప్రధాన రక్షిత మంచినీటి పథకం పూర్తిగా పని చేయడం లేదు. రెండు నెలలుగా నీటి పథకం పని చేయకపోయినప్పటికీ పంచాయతీ పట్టించుకోవడం లేదు. నీటి పథకం పని చేయకపోవడంతో 14 వార్డుల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వీధుల్లోని నీటి కుళాయిలు నిరుపయోగంగా ఉన్నాయి. పని చేయని నీటి పథకం కోసం ప్రజలు పంచాయతీకి చెబుతున్నా పట్టించుకోవడం లేదు.ల దీంతో తాగునీరు కోసం ప్రజలు అవస్థలు పడుతున్నారు. పని చేయని నీటి పథకాన్ని మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కలిశెట్టి పరామర్శ

విశాలాంధ్ర-లావేరు : మండలంలో భరణికం గ్రామంలో అనారోగ్యంతో బాధ పడుతున్న కందివలస అప్పమ్మని ఎచ్చెర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పొందూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కలిశెట్టి అప్పలనాయుడు గురువారం పరామర్శించారు. అనంతరం ఆమె ఆరోగ్యం గురించి అడిగితెలుసుకుని ఆమెకు ధైర్యం చెప్పారు. ఈయన వెంట టీడీపీ నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

విశాఖ సభను విజయవంతం చేయండి

బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి సలాన

విశాలాంధ్ర-మెళియాపుట్టి : భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నం రానున్న దృశ్య ఆ సమావేశంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రధాని సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాన రాఘవరావు ఆ బిజెపి పార్టీ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. గురువారం వసుంధర గ్రామంలోని ఆయన స్వగృహం నుండి విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం సుమారు వేల కోట్ల నిధులను

కేటాయిస్తుందని దీంట్లో భాగంగానే వివిధ రకాల పనులకు ప్రారంభో త్సవ కార్యక్రమం ఈనెల 12వ తేదీన విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోది అధ్యక్షతన నిర్వహించనున్నా రని కావున ప్రతి ఒక్క బిజేపీ నాయకులు, కార్యకర్తలు జిల్లా నుండి పెద్దఎత్తున సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధిత పలువురు ప్రముఖులు హాజరవుతా రన్నారు. ఈ నేపథ్యంలో ఆయనతోపాటు రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ వంజంగి రమేష్, సుందర్‌రావు తదితరులున్నారు.

ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

నవంబర్ 25న ఛలో ఢిల్లీ పార్లమెంట్ మార్చ్

విశాలాంధ్ర-నరసన్నపేట: దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా వున్న పోస్టులను త్వరితగతిన భర్తీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఎం.యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి, కె.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం వారు స్థానిక ఎస్.సి హాస్టల్‌లో ఛలో ఢిల్లీ వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని, భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయి మెంట్ గ్యారెంటీ యాక్ట్‌ను అమలు చేయాలని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని నిలుపుదల చేయాలని, ఈనెల 25న ఛలో ఢిల్లీలో పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. భారత ప్రధానమంత్రి, నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు ఎన్నికల్లో ప్రతీ ఏటా రెండు కోట్ల

ఉద్యోగాలు ఇస్తానని చెప్పి, నేటికి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా ఒక్క ఉద్యోగం ఇవ్వకపోగా, పకోడీ బండ్లు పెట్టుకొని బ్రతకం డని కేంద్ర మంత్రులు పార్లమెంట్ సాక్షిగా చెప్పటం సిగ్గుచేటని విమర్శించారు. దేశవ్యాప్తం గా నిరుద్యోగులకు ఉద్యో భద్రత కల్పించేందుకు భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్‌ను అమలులోకి తీసుకురావాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా వున్న 27లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని, నవంబర్ 25న జరిగే పార్లమెంట్ మార్చ్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుండి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలిరావాలని ఎం.యుగంధర్, కె.శ్రీనివాసరావు కోరారు.

దోపిడీ రహిత సమసమాజ స్థాపన కోసం పోరాడుదాం

న్యూడెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి పిలుపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం కలెక్టరేట్: సమాజ అవసరాలను తీరుస్తూ ఉత్పత్తిలో ప్రధాన పాత్ర పోషిస్తున్న కష్టజీవులను దోపిడీ చేస్తున్న కార్పోరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా అమరవీరుల స్మృతిగా పోరాడాలని సీపీఐ యం యల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ పిలుపునిచ్చారు. విప్లవోద్య మ అమరవీరులను స్మరిస్తూ అక్టోబరు 31 నుండి అమరవీరుల సభలను జరపాలనే సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం స్థానిక పెద్దపాడు గాంధీనగర్ కాలనీలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ర్యాలీ, సభ నిర్వహిం చారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, వారికి నివాళి అర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి ఆశయ సాధనకై పోరాడుతా మంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ మాట్లాడుతూ పీడిత ప్రజల విముక్తి కోసం అనేకమంది తమ ప్రాణాలను అర్పించారని

కొనియాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, నక్సల్బరి ఉద్యమం, శ్రీకాకుళ గిరిజన రైతాంగ పోరాటం, గోదావరి లోయ ప్రతిఘటనా పోరాటాలలో వందలాదిమంది అమరులయ్యారని పేర్కొన్నారు. పోరాడే వీరులు అనేక మందిని రాజ్యం బలి తీసుకున్నదన్నారు. వీరందరూ తమ కుటుంబా లను వదిలి, ప్రజల కోసం త్యాగాలు చేశారని కొనియాడారు. ఈ దోపిడీ సమాజాన్ని సమూలంగా మార్చి పేద ప్రజల రాజ్యం, సమసమాజం సాధించా లనే లక్ష్యంతో వారంతా ఉద్యమించారని తెలియ జేశారు. అరుణోదయ రాష్ట్ర నాయకులు సన్నశెట్టి రాజశేఖర్ మాట్లాడుతూ నేడు దేశంలోనూ, రాష్ట్రం లోనూ పరిపాలిస్తున్న పాలక పార్టీలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని విమర్శించారు. దేశంలో ఆర్ఎస్ఎస్, బిజెపిల ప్రభుత్వం మతోన్మాద విధానాలు అవలంభిస్తూ, కాషాయీకరణను ప్రధాన ఎజెండాగా అమలు చేస్తున్నదని విమర్శించారు. ఫాసిస్టు ధోరణులతో ప్రభుత్వం ముందుకు సాగుతు న్నదని పేర్కొన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా అమరులు అందించిన విప్లవస్ఫూర్తితో ఉద్యమించా లని పిలుపునిచ్చారు. ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.కృష్ణవేణి మాట్లాడుతూ ప్రజలపై సాగిస్తున్న పాలకుల దమన కాండకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొమ్మాళి బాలకృష్ణ, బొమ్మాళి అప్పారావు, ఇద్దుమాలిని చిన్నారావు, సవలాపురం అప్పలరాజు, ఎచ్చెర్ల వీరాస్వామి, గొంటి రాము, దివ్వల అప్పారావు, సవలాపురం కృష్ణవేణి, బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతులు కాదన్నా భూసేకరణ తప్పదు

రైతులతో తహసిల్దార్ చలమయ్య

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : భావనపాడు పోర్టు నిర్వాసితులకు ఆర్ ఎండ్ ఆర్ కాలనీ కొరకు రైతులు భూములు త్యాగం చేసేందుకు ముందుకు రావాలని, లేదన్నా సరే భూ సేకరణ తప్పదని తాసిల్దార్ చలమయ్య అన్నారు. నౌపడ రెవెన్యూ గ్రూపు పరిధిలోని సుమారు 30 సర్వే నెంబర్లలో రైతులతో, గురువారం నౌపడా సచివాలయంలో సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మూలపేట, విష్ణుచక్రం గ్రామస్తుల పునరావాసం నిమిత్తం వారి అభ్యర్థన మేరకు, నౌపడ లో సుమారు 70 మంది రైతులకు చెందిన భూములు అవసరమయ్యాయని తెలిపారు. ఆర్అండ్ఆర్ కాలనీ కొరకు 52 ఎకరాలు స్థలం సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రధానం గా సర్వేనెంబర్ 337లో 3 ఎకరాలు, 325లో ఆరు ఎకరాలు, 328లో 8 ఎకరాలు, 329లో 6.47 ఎకరాలు, 368లో 6.20 ఎకరాలు, 369లో 4. 60 ఎకరాలు వీటితోపాటు మరికొన్ని సర్వే నెంబర్లలో స్థలం గుర్తించామన్నారు. ఆయా సర్వే నెంబర్లలోని రైతులు పేర్లు చదివి వినిపించారు. అనంతరం అభివృద్ధి కొరకు రైతులు భూమిని త్యాగం చేయాలని కోరారు. ఏపరిహారం కావాలో తెలియజేయాలని రైతులను ప్రశ్నించారు. మీరు ఒప్పుకుంటే ఒకలా ఉంటుందని లేదంటే మరోలా ఉంటుందని హెచ్చరించారు. దీనిపై రైతుల వ్యతిరేకత వ్యక్తం చేశారు. తాము బతుకుతున్న కొద్దిపాటి భూములు భూసేకరణ పేరుతో అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు సేకరించిన రైతులందరూ కొద్దిపాటి భూములన్న రైతులని భూములు పోతే వాళ్లకి తీవ్ర నష్టం జరుగుతుందని వాపోయారు. దయచేసి అధికారులు మా భూములు జోలికి రాకుండా వేరేచోట స్థల సేకరణ కోరారు. బదులుగా ఉప్పు భూములు, ఇతర ప్రభుత్వ భూములు చాలా ఉన్నాయని వాటిని తీసుకోవాలని కోరారు. దీనిపై తాసిల్దార్ మాట్లాడుతూ ఉన్నతాధికారులకు మీ అభ్యర్థులను తెలియజేస్తామని మరోసారి సమావేశం అవుతామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్ విష్ణుమూర్తి, వీఆర్వో ప్రసాద్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భూ అక్రమణకు ఎమ్మెల్సీ కళ్యాణి యత్నాలు

- బినామీలతో దొంగ డాక్యుమెంట్లు తయారీ
- కిరాయి గూండాలతో దాడి
- ప్రాణహాని ఉంది కాపాడండి
- ఎస్పీ, కలెక్టర్‌కు బాధితుడు ధర్మారావు ఫిర్యాదు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: శాసన మండలి సభ్యురాలుగా ఉన్న వరుదు కొంతమంది బినామీలతో భూమిని ఆక్రమించే ప్రయత్నాలు చేస్తు న్నారని శ్రీకాకుళం నగరం పుణ్యపు వీధి స్టేట్బ్యాంకు ఆఫీసర్స్ కాలనీ నివాసి ధర్మాన గురువారం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు నగరంలోని హెరిటల్లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఆయన పేర్కొన్న వివరాలు ఉన్నాయి. రూరల్ మండలం సింగుపురం గ్రామంలో కళాశాల జాతీయ రహదారి పక్కన 2007 బగ్గు దాలగురయ్య నుంచి 1/2 సెంట్లు పాత్రాజు అనే వ్యక్తి నుంచి 50 సెంట్లు చేశామని తెలిపారు. ఈ భూములకు భూములు కలిపి 2012 లో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ కంపెనీ కోసం కోటి రూపాయల రుణాన్ని తెలిపారు 90 సెంట్ల స్థలం ఇప్పటికీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ తనఖాలోనే ఉందని తెలిపారు స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటుచేసి వాహనాలు సామాగ్రి ని చేస్తూ ఆటోమొబైల్ స్టాకార్డ్ ఉపయోగిస్తున్నామని తెలిపారు క్రమంలో ఈనెల బుధవారం మధ్యాహ్నం గంట సమయంలో ఎమ్మెల్సీ కళ్యాణి, గొల్లిపల్లి శివప్రసాద్, పుట్టా శాంతామణి ఏకమై దొంగ డాక్యు మెంట్లు సృష్టించి తమకు అప్పగించాలని గోడౌన్ గుల్లిపల్లి జగదీష్‌తోపాటు కొంతమంది మీడియా అని చెప్పుకునే గూండాలను దౌర్జన్యం చేయించడానికి ఉసిగొల్పారని తెలిపారు. వారు రూ25 లక్షలతో కిరాయికి ఒప్పందాన్ని కుదుర్చుకున్నారని తెలిపారు నలుగురు వ్యక్తులు గొడౌన్లోకి అక్రమంగా మారణాయుధాలతో ప్రవేశించి చెట్లని నరికేసి , కొన్ని వాహనాలను ధ్వంసం 3 లక్షల రూపాయల మేర నష్టాన్ని కలిగించారని తెలిపారు కాపలాగా ఉన్న శ్రీదేవి, సూర్యనారాయణలు ఈ విషయాన్ని

తనకు ఫోన్లో తెలియజేయగా వారిని అడ్డుకోవా ల్సిందిగా రూరల్ పోలీసులకు రవిశంకర్ సిబ్బంది గోపాల్ తదితరులతో తెలియపరిచామన్నారు. వరుదు కళ్యాణి ఆమె బినామీలు కిరాయి గూండాలతో కుదుర్చుకుని తనను చంపేసి ఇంకా ఎక్కువసొమ్ము వారికి ముట్టజెబుతానన్నారని తెలిసిందని చెప్పారు. ఈ భూములు రీసర్వే అవుతున్నందున దఫదఫాలుగా కిరాయి గూండాలను గొడౌన్ వద్దకు పంపించి నానా దుర్భాషలాడుతూ చంపుతామని బెదిరిస్తున్నారని తన సిబ్బందిని భయ గురిచేస్తున్నారని తెలిపారు. ప్రాణ, ఆస్థి రక్షణ కోసం ఎస్పీకి ఫిర్యాదు తెలిపారు తమని ఎంఎల్సీ వరుదు కళ్యాణి, ఆమె సుఫారీ కుదుర్చుకున్న కిరాయి నుంచి రక్షణ కల్పించాలని బాధితుడు ధర్మారావు కోరారు.

కనుల పండువగా కృత్తిక దీపోత్సవం

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని కపాసుకుద్ది గ్రామంలో కొలువైయున్న శ్రీ రామలింగేశ్వర ఆలయం వద్ద శివ స్వాములు ఆధ్వర్యంలో కార్తీక మాసం కృత్తికా నక్షత్రం పురస్కరించుకొని కృత్తిక దీపోత్సవం కనుల పండుగ నిర్వ హించారు. ఈ మేరకు నిరంజన్ గురుస్వామి పర్యవేక్షణలో గ్రామంలో తిరివీదులు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నిరంజన్ గురు స్వామి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు దేవాలయంలో దీపారాధన చేసి తిరిగి అదే దీపాన్ని పట్టుకొని గ్రామంలో తిరువీధులు చేస్తూ తిరిగి ఆ దీపాలను దేవాలయంలో పెట్టడం జరుగుతుంది దీనివల్ల సకల దోషాలు నివారణ అవుతాయని భక్తుల నమ్మకం.ఈ కార్యక్రమంలో శంకర్ గురుస్వామి,శివ స్వాములు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చైల్డ్ వెల్ఫేర్ కమిటీ 'జిసి హోమ్' తనిఖీ



విశాలాంధ్ర-నరసన్నపేట : పట్టణంలో నిరుపేద విద్యార్థులకు ఆశ్రయం కల్పిస్తున్న గోఖలే శిశు సదనం (జి.సి హోమ్)ను గురువారం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ తనిఖీ చేసింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎన్.సి.పి.సి.ఆర్ నిబంధనలు ప్రకారం హెూమ్ విద్యార్థులకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. హెూమ్ ద్వారా విద్యార్థులు లభిస్తున్న సేవలు, సౌకర్యాలు ఇతర అంశాలపై చర్చించి సంతృప్తి వ్యక్తం చేసి, మరింత మంది విద్యార్థులను హెూమ్‌లో చేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు, యు.శ్రీలక్ష్మీ, సభ్యులు, వి.రమణమూర్తి, యం.గన్నెప్పడు, జిసి హెూమ్ చైర్మన్, సదాశివుని కృష్ణ, వార్డెన్, రవీంద్రనాథ్ సాహు తదితరులు పాల్గొన్నారు.